# గుండెపోటుతో రచయిత రామకృష్ణా రెడ్డి మృతి

హిమాయత్‌నగర్, ఫిబ్రవరి 16: ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) జాతీయ కన్వీనర్ వి.సంధ్య ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది. ఆమె జీవిత సహచరుడు రచయిత రామకృష్ణారెడ్డి (62) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనకు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో ఇంట్లోనే కుప్పకూలి పోయాడు. కుటుంబసభ్యులు హుటాహుటిన హైదర్‌గూడలోని అపోలో దవాఖానకు తీసుకెళ్లగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. చిట్యాల సమీపంలోని నేరడ గ్రామంలో ఉన్న వారి వ్యవసాయ క్షేత్రంలో శనివారం అంత్యక్రియలు జరుగనున్నాయి. ఈ విషాద ఘటనను తెలుసుకున్న పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మహిళా సంఘాల నేతలు, ప్రముఖులు హిమాయత్‌నగర్‌లోని రాయల్ సిగ్నేచర్ అపార్ట్‌మెంట్‌లో ఉన్న వారి నివాసం వద్ద రామకృష్ణారెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి.. నివాళులర్పించి.. కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటిం చారు. నివాళి అర్పించిన వారిలో మీడియా అకాడమి మాజీ చైర్మన్ అల్లం నారాయణ, పద్మశ్రీ అవార్డు గ్రహీత వై.వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర నాయకులు వెంకటేశ్వరరావు, పి.సూర్యం, వేములపల్లి వెంకటరామయ్య, గోవర్ధన్, కె.రమా, సీపీఎం నాయకులు ఎస్.వీరయ్య, భిక్షమయ్య, రాములు, సీపీఐ నాయకులు పశ్యపద్మ, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డి.సుధాకర్, జర్నలిస్టు శ్రీనివాస్, మహిళా నాయకురాలు జ్యోతి, పద్మకుమారి, రమా మేల్కోటే, సంధ్య, సజయ, విమల, రాష్ట్ర జన సమితి పార్టీ నగర అధ్యక్షుడు నర్సయ్యతో పాటు ప్రజాస్వామిక వాదులు ఉన్నారు.






# సైబర్ నేరగాళ్ల నుంచి నగదు రికవరీ

## బాధితులకు అప్పగించిన సైబర్ క్రైమ్ పోలీసులు

## అత్యాశకు పోయి.. మోసపోవద్దన్న జాయింట్ సీపీ రంగనాథ్



రికవరీ సొమ్మును బాధితులకు అప్పగిస్తున్న సీసీఎస్ జాయింట్ సీపీ ఏవీ రంగనాథ్

సిటీబ్యూరో, ఫిబ్రవరి 16 (నమస్తే తెలంగాణ): సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కి.. మోసానికి గురైన రెండు వేర్వేరు ఘటనల్లో నిందితుల నుంచి రికవరీ చేసిన సొమ్మును హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు బాధితులకు అప్పగించారు. శుక్రవారం సీసీఎస్ జాయింట్ సీపీ ఏవీ రంగనాథ్ రూ.1,61,24,226 విలువైన ఆయా చెక్కులను బాధితులకు అందజేశారు.

ఓ బాధితుడికి ఫోన్ చేసిన సైబర్ నేరగాళ్లు.. ఫెడెక్స్ కొరియర్ సర్వీస్ నుంచి మాట్లాడుతున్నామని చెప్పారు. మీ పేరుతో తైవాన్‌కు బుక్ అయిన పార్సిల్‌లో నిషేధిత వస్తువులు ఉన్నాయని చెప్పారు. ఈ కాల్‌ను ముంబై సైబర్ క్రైమ్‌కు బదిలీ చేస్తున్నామంటూ బెదిరించారు. ఆ తరువాత బాధితుడిని బెదిరించి రూ.98,79,000 దోచేశారు. మరో కేసులో పేరున్న స్టాక్ బ్రోకర్స్‌మంటూ బాధితుడితో మాట్లాడిన సైబర్‌నేరగాళ్లు.. ట్రేడింగ్‌లో పెట్టుబడి పెట్టాలంటూ సూచించి రూ. 1,04,80,000 కాజేశారు. ఈ ఘటనలపై సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. బాధితులు వెంటనే (గోల్డెన్ అవర్ 1930కు) ఫిర్యాదు చేయడంతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ రెండు కేసుల్లోని ఆయా ఖాతాల నుంచి రూ. 80,76,198తో పాటు రూ.80,48,028 ఫ్రీజ్ చేశారు. ఈ ఖాతాల్లో ఫ్రీజ్ అయిన డబ్బు విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. బాధితులు సీఆర్‌పీసీ 451 సెక్షన్ కింద కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై న్యాయపరమైన చర్యలు తీసుకొని.. బాధితులిద్దరికీ వేర్వేరుగా ఆయా ఖాతాల్లో ఫ్రీజ్ అయిన రూ. 1,61,24,226 అందజేశారు. ఈ సమావేశంలో డీసీపీ కవిత, ఏసీపీ శివమారుతీ తదితర అధికారులు పాల్గొన్నారు.

### భయపడొద్దు.. అత్యాశ వద్దు..!

సైబర్ నేరగాళ్లు వేర్వేరు మార్గాల్లో మోసాలు చేస్తుంటారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అత్యాశకు వెళ్లి.. వ్యక్తిగత, బ్యాంకు సమాచారం వారికి ఇస్తే.. ఖాతాల్లో ఉన్న నగదు దోచేస్తారని జాయింట్ సీపీ తెలిపారు. పార్టుటైమ్ జాబ్‌లు, స్టాక్ మార్కెట్ ట్రేడింగ్, పోలీసులమంటూ.. కొరియర్.. బిల్లుల పేరుతో ఎవరు ఫోన్‌చేసినా నమ్మవద్దని, భయపడకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఒక వేళ సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930కి ఫోన్ చేయాలన్నారు. ఘటన జరిగిన రెండు గంటల్లోపు (గోల్డెన్ అవర్) cybercrime.gov.inలో ఫిర్యాదు చేస్తే మీ డబ్బు ఫ్రీజ్ అయ్యే అవకాశం ఉంటుందని సూచించారు.



జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ధర్మారెడ్డి

## ఇంటిని ఆక్రమించుకుని బెదిరింపులు

### పుట్టా రాము హత్య కేసు నిందితురాలిపై ఫిర్యాదు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 16: యూసుఫ్‌గూడ సమీపంలోని ఎల్ఎన్‌నగర్‌లో పుట్టా రాము హత్య కేసులో నిందితురాలు హిమాంబీతోపాటు ఆమె కుమార్తె, భర్త తమ ఇంటిని ఆక్రమించుకుని బెదిరింపులకు గురిచేస్తున్నారంటూ బాధితుడు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. కడప జిల్లాకు చెందిన బత్తిన ధర్మారెడ్డి 2021లో ఎల్ఎన్‌నగర్‌లో 60 గజాల ఇంటిని మహేశ్వర్ రెడ్డి వద్ద నుంచి కొనుగోలు చేశాడు. ఆ ఇంటిలో హిమాంబీ కుటుంబం అద్దెకు ఉంది. ఇంటిని ఖాళీ చేయడానికి రెండు నెలల సమయం ఇవ్వాలని, అప్పటి వరకు అద్దె చెల్లిస్తామని ధర్మారెడ్డిని కోరారు. మూడు నెలలు గడిచినా ఇల్లు ఖాళీ చేయకపోవడంతో పాటు అడిగేందుకు వెళ్లిన ధర్మారెడ్డిని, మహేశ్వర్‌రెడ్డిని బెదిరించారు. దీంతో ధర్మారెడ్డి కోర్టును ఆశ్రయించగా.. ఇంటిని ఖాళీ చేయాలని తీర్పు వచ్చింది. కోర్టు సిబ్బందితో కలిసి ధర్మారెడ్డి ఇంటి వద్దకు వెళ్లగా.. హిమాంబీ తదితరులు తీవ్రస్థాయిలో గొడవకు దిగారు. ఆ ఇంట్లో హిమాంబీ వ్యభిచార గృహం, పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్టు గుర్తించారు. పుట్టా రామును కూడా దారుణంగా హత్య చేయించారని తెలుసుకున్న ఇంటి యజమాని ధర్మారెడ్డి శుక్రవారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## బాలికపై అఘాయిత్యం

### అధ్యాపకుడి రిమాండ్

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 16: విద్యాబుద్ధులు నేర్పాల్సిన అధ్యాపకుడు బాలికకు ప్రేమ పాఠాలు నేర్పడమే కాకుండా.. కిడ్నాప్ చేసి పలు మార్లు లైంగికదాడికి పాల్పడ్డాడు. అంతేకాకుండా బాలికను పెండ్లి చేసుకున్నాడు. ఈ ఘటన శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ బాలరాజు కథనం ప్రకారం.. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాళ్లగూడలో (ఐఏఎస్) అకాడమితో పాటు జూనియర్ కళాశాల నిర్వహిస్తున్న కృష్ణప్రదీప్ ఇనిస్టిట్యూట్ నిర్వహిస్తున్నాడు. అందులో నిజామాబాద్ ప్రాంతానికి చెందిన సూర్యప్రదీప్ అధ్యాపకుడిగా పనిచేస్తున్నాడు. గతకొంతకాలం నుంచి సదరు కళాశాలలో చదువుతున్న బాలికకు మాయమాటలు చెప్పి.. ప్రేమ పేరుతో వంచించాడు. ఈ నెల 13న సాయంత్రం సదరు బాలికను కిడ్నాప్ చేసి.. నగరానికి తీసుకువెళ్లి లైంగికదాడికి పాల్పడ్డాడు. 14న బాలికను పెండ్లి చేసుకున్నాడు. బాలిక కళాశాలలో లేదని కుటుంబ సభ్యులకు తెలియడంతో వారు పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి.. మైనర్‌పై లైంగిక దాడికి పాల్పడటంతో పాటు పెండ్లి చేసుకున్నట్లు విచారణలో ఒప్పుకున్నాడు. దీంతో అధ్యాపకుడు సూర్యప్రదీప్‌పై కిడ్నాప్‌తో పాటు ఫోక్సో యాక్టు కింద కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించారు.

## తేనెటీగల దాడి.. ఒకరి మృతి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి16: తేనెటీగల దాడిలో గాయపడిన ఓ వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కొంపల్లి నివాసి సింహాచలం (60) అదే ప్రాంతంలో ఉన్న శ్రీకాంత్ నర్సరీలో గార్డెన్ పనులు చేస్తున్నాడు. బుధవారం గాలికి నర్సరీలో ఉన్న ఓ తేనెతెట్టె కిందపడింది. అదే ప్రాంతంలో పనిలో ఉన్న సింహాచలంపై తేనెటీగలు దాడి చేశాయి. గాంధీ వైద్యశాలకు తరలించగా.. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి కుమారుడు అప్పారావు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సిబ్బంది సంక్షేమానికి పెద్ద పీట

### రాచకొండ సీపీ, తరుణ్ జోషి



సిటీబ్యూరో, ఫిబ్రవరి 16 (నమస్తే తెలంగాణ): సిబ్బంది సంక్షేమానికి పెద్ద పీట వేస్తామని రాచకొండ సీపీ తరుణ్ జోషి అన్నారు. రాచకొండ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు, ఇతర సభ్యులు శుక్రవారం సీపీని కలిసి, సిబ్బందికి రావాల్సిన టీఏలు, సెరెండర్లు, పీఆర్‌సీ బకాయిలు, డీఏ ఏరియర్స్ నిధుల బకాయిల అంశాన్ని సీపీ దృష్టికి తీసుకెళ్లారు. సీపీ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు భద్రారెడ్డి, కృష్ణారెడ్డి, ప్రసాద్ బాబు పాల్గొన్నారు.



## చెరువు స్థలాన్ని పరిశీలించిన హైకోర్టు అడ్వకేట్ కమిషన్ సభ్యులు

చంపాపేట, ఫిబ్రవరి 16: సరూర్‌నగర్ మండల పరిధి బైరామల్‌గూడలోని సర్వే నంబర్ 16లో ఉన్న 6 ఎకరాల 25 గుంటల చెరువును హైకోర్టు అడ్వకేట్ కమిషన్ సభ్యులు శ్రీకాంత్‌రెడ్డి, లెర్నడ్ డిప్యూటీ సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా గాడి ప్రవీణ్‌కుమార్, జీహెచ్‌ఎంసీ, ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల బృందం శుక్రవారం సందర్శించారు. ఎల్బీనగర్ పోలీసుల బందోబస్తును ఏర్పాటు చేశారు. మూడు రోజుల్లో రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని 16 చెరువులు ఈ బృందం పరిశీలించనున్న ది. మొదటి రోజు బైరామ ల్‌గూడ చెరువును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్ మండల తాసీల్దార్ పి.వేణుగోపాల్, ప్రత్యేక తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు యాదయ్య, గీత, ఇరిగేషన్ ఏడీఈ నాగరాజ్, సర్వేయర్లు శ్రీనివాస్, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పీ టూపీ క్రిప్టో ట్రేడింగ్ చేస్తున్నారా.. జాగ్రత్త.!

### డీసీపీ శిల్పవల్లి

సిటీబ్యూరో, ఫిబ్రవరి 16 (నమస్తే తెలంగాణ): అతడు గ్రూప్స్‌కు ప్రిపేర్ అవుతున్న ఓ విద్యార్థి. తన ఖర్చుల కోసం ఆ విద్యార్థి పీటూపీ క్రిప్టో ట్రేడింగ్ చేస్తున్నాడు. ఈ క్రమంలో అతడి దగ్గర ఉన్న రూ. లక్షా 20 వేలు అనుకోకుండా బ్యాంక్ ఖాతాలో ఫ్రీజ్ అయ్యాయి. దీంతో ఖంగుతిన్న ఆ విద్యార్థి లబోదిబోమంటూ సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. జరిగిన విషయాన్ని తన ఫిర్యాదులో పేర్కొని.. న్యాయం చేయాలని కోరాడు. ఈ మేరకు సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయగా, బాధితుడు పీటూపీ ట్రాన్‌జాక్షన్‌లో ట్రేడింగ్ చేసింది ఒక సైబర్ నేరగాడితో అని తేలింది. సైబరాబాద్ సైబర్‌క్రైమ్ డీసీపీ శిల్పవల్లి కథనం ప్రకారం.. ఇటీవల 1930పై ప్రజల్లో అవగాహన పెరిగింది. బాధితులు వెంటనే సమాచారం ఇవ్వడంతో సైబర్ నేరగాళ్లు దోచుకున్న డబ్బును ఫ్రీజ్ చేయగలుగుతున్నామన్నారు. నేరగాళ్లు బాధితుల డబ్బును ఏయే బ్యాంక్ ఖాతాలకు మార్పిడి చేశారో.. ఆ ఖాతాలన్నీ కూడా ఫ్రీజ్ చేయడం జరుగుతోందన్నారు. ఈ పరిణామాలతో అప్రమత్తమైన సైబర్ నేరగాళ్లు ట్రెండ్ మార్చారని చెప్పారు. బాధితుల నుంచి దోచుకున్న డబ్బును పోలీసులు ఫ్రీజ్ చేయకుండా ఉండేందుకు అమాయకులను బలి చేస్తూ తప్పించుకుంటున్నారు. ఈ క్రమంలోనే నగరానికి చెందిన ఓ విద్యార్థి సైతం ఈ తరహాలోనే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి, రూ.1.20లక్షలు పోగొట్టుకున్నాడని తెలిపారు.

#### అత్యాశతో మోసపోకండి..

చాలా మంది ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బును అత్యాశతో సైబర్ నేరగాళ్ల ఉచ్చులోపడి పోగొట్టుకుంటున్నారని, ఓ విద్యార్థి పీటూపీ ట్రాన్‌జాక్షన్ ద్వారా గుర్తు తెలియని వ్యక్తితో ట్రేడింగ్ చేసి మోసపోయినట్లు సైబరాబాద్ సైబర్‌క్రైమ్ డీసీపీ శిల్పవల్లి తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## బండ్ల గణేశ్ ఇంట్లోకి అక్రమ ప్రవేశం

### హీరాగ్రూప్ చైర్‌పర్సన్ నౌహీరా షేక్‌పై కేసు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 16: సినీనిర్మాత బండ్ల గణేశ్ ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించడంతో పాటు బెదిరింపులకు పాల్పడ్డారన్న ఆరోపణలతో హీరా గ్రూప్ చైర్‌పర్సన్ నౌహీరా షేక్‌తో పాటు ఆమె అనుచరులపై ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. ఫిలింనగర్ సైట్- 2లోని రోడ్ నం. 13లో హీరా గ్రూప్ చైర్‌పర్సన్ నౌహీరాషేక్‌కు చెందిన భవనంలో బండ్ల గణేశ్ కుటుంబం 2021 నుంచి అద్దెకు ఉంటున్నారు. 2023లో నౌహీరా షేక్ ఇంటిని అమ్మాలనుకుంటున్నానని బండ్ల గణేశ్‌తో చెప్పారు. దీంతో ఆ ఇంటిని తాము కొనుగోలుచేస్తామని చెప్పి, రూ.3కోట్లు అడ్వాన్స్‌గా చెల్లించారు. మిగిలిన మొత్తం చెల్లించిన తర్వాత రిజిస్ట్రేషన్ చేయించుకుంటామని చెప్పారు. ఇటీవల నౌహీరా షేక్‌పై ఈడీ కేసులు నమోదు కావడంతో పాటు బండ్ల గణేశ్‌కు అమ్ముతామని చెప్పిన ఇల్లు కూడా ఈడీ జప్తు చేసింది. ఈడీ నుంచి క్లియరెన్స్ తీసుకొచ్చి ఇంటిని రిజిస్టర్ చేస్తామని చెప్పిన నౌహీరా షేక్.. గురువారం సాయంత్రం పదిమందితో వచ్చి ఇంటిని ఖాళీ చేయాలంటూ బండ్ల గణేశ్ కొడుకు బండ్ల హిరేశ్‌ను హెచ్చరించింది. ఈ బెదిరింపులపై బండ్ల హిరేశ్ శుక్రవారం ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఐపీసీ 448, 143, 506రెడ్‌విత్ 149 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


# నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

## BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313891

## WATER PROOFING

★SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-319706

## PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319375

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, శానిటైజర్ స్ప్రే, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/-, చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-319960

## GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319697

## FINANCIAL SERVICES

★ఫైనాన్షియల్ సర్వీస్ మీ యొక్క కొత్త & పాత JCB, కార్, లారీలు, హిటాచి, బోర్‌వెల్ వాహనములకు లోన్స్ & ఇన్సూరెన్స్ చేయించబడును. 9848797778 / 9676795571. NT-311522

★Without I.T. Returns, Cash Sal, Cibil issues, Latest Registration Documents provide Home & Mortgage, Car Loans from Banks $ NBFC. Ph: 9618515325 / 9989685880. NT-319958

## TV REPAIR

★Laxmi Electronics, LG, Sony, Samsung, All Company LED, LCD TV Repairs at your home. 30 Yrs. Exp. Laxmi Electronics. 7995837063. NT-319954

## HOME TUTIONS

★Home Tutions for Classes upto 10 (CBSE / ICSE / STATE), Intermediate, Degree, BE / B.Tech., IIT & NEET Foundation, Mains & Advanced, Chess by Talented Tutors. Welcome Male, Female Tutors. Contact: Ascent Study Circle, Ph: 9912353330, 9912340561. NT-319715

## OLD AGE HOME

★మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319830

## TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: ప్రతినెల కాశీ యాత్ర, 12/05, 23/05 - చార్‌ధామ్; ★02/07 - అమరనాథ్; ★28/03, 25/04 - ముక్తినాథ్; ★11/04 - రామేశ్వరం; ★25/03 - కామాఖ్య @ 9908844377. NT-313883

★29/02 - రామేశ్వరం, అరుణాచలం 22 రో॥ 10 రో॥; ★16/03 - కాశీ, నేపాల్, ముక్తినాథ్; ★06/04 - కాశీలో 9 ది॥; ★27/04 - అష్ట వినాయకులు; ★09/05 - భువనేశ్వర్, కోణార్క్, కలకత్తా, గంగాసాగర్, కామాఖ్య; ★11/05 - ఆదికైలాష్, ఓం పార్వతీ యాత్ర 10 రో॥; ★20/07 - బద్రి, కేదార్. భాస్కర్‌రావు, 9848486847. NT-311575

## దర్శనం టూర్స్ & ట్రావెల్స్

★5/5-నర్మదా పుష్కరాలు, ఓంకారేశ్వర్; ★20/05-చార్‌ధామ్ యాత్ర; ★06/06-కాశీ, అయోధ్య, గయ; ★16/06-కాశీ, నేపాల్, ముక్తినాథ్. సంప్ర: 8121682275 / 9849747093. NT-319666

## PLOT FOR SALE

★100 ఫీట్ల రోడ్ ఫేసింగ్‌తో HMDA & RERA వెంచర్ @ ఆదిభట్ల TCS, కొంగరకలాన్ ఫాక్స్‌కాన్, రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు దగ్గరలో విల్లా ప్లాట్లు కలవు. 9052096001. NT-319348

★షాద్‌నగర్ టౌన్‌కి అతి సమీపంలో తక్షణ గృహ నిర్మాణానికి అనువైన DTCP/RERA (LP. 226/2023/H) వెంచర్‌లో అన్ని సదుపాయాలతో డైరెక్ట్ కంపెనీనందు ప్లాట్లు గజం: 7,499/- & 9,999/-. ఫ్రీ విజిట్‌కై: 8897390163. NT-319813

★షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో గజం: 15,999/- వేలకే HMDA Approvedతో ఇల్లు కట్టుకోవడానికి రెడీగా ప్లాట్స్ కలవు. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-319386

★JB Serene City* (Phase-3) 267 Sq.yds. & Phase-4 Beside Club House 215 Sq.yds. Commercial & Sulthanpur (RCI Road), Balapur 120 Sq.yd. Plots Sale Call: 9700021777. NT-319839

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో, 0% ఇంట్రెస్టుతో, 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ఫ్రీ సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-319836

★Kundanpally Inside ORR Exit 8, Near Keesara, 200 Sq.yds. 2 Plots, East Facing Rs. 35,000/- per Sq.yard, Gated Community, Genuine Buyers Call: 9059163247. NT-313989

★అతి తక్కువ ధరలో ప్లాట్లు... మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 121 చ.గజాల ప్లాట్ రూ. 1 లక్ష మాత్రమే పండ్ల మొక్కలతో... ఫ్రీ మెయింటెనెన్స్, స్పాట్ రిజిస్ట్రేషన్. Cont: 8500664291. NT-319963

★Open Plot 267 Sq.yrds, N/W Facing, Both 40' Road Facing, Aushapur, Near Highway Road, Ghatkesar. Ph: 9603159939. NT-311576

★Plot for Sale in Nagole Prime Location, 130 Sq.yds., North Facing, Full LRS paid, 1L per Sq.yd. (Negotiable). Ph: 8106971306 / 9959097993. NT-311535

## PLOT FOR SALE

★Shamirpet, Medchal Dist.-194 Sq.yards - Plot for Sale. Akshita Inspiring Edge, Plot No. 44, HMDA Fully Developed Layout. Ph: 9703544199. NT-311526

★ఘట్‌కేసర్‌కి అతి దగ్గరలో మరియు AIIMS హాస్పిటల్ మధ్య HMDA Plots తక్కువ ధరకు కలవు. ఇప్పుడే ఇళ్లు కట్టుకోవచ్చు. కొన్ని Plots కలవు. 9704695889, 9505980640. NT-319713

## HMDA PLOTS

★విజయవాడ హైవేని ఆనుకొని Choutuppal దగ్గరలో 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజి. ఆ॥డె॥ Bank Loan. Ph: 9989032598. NT-319702

## LAND FOR SALE

★అగ్రికల్చర్ ల్యాండ్ ఫర్ సేల్: 1 ఎకరం @ బోనగిరి యాదాద్రి జిల్లా, నియర్ వివేరా హోటల్ ప్రక్కన. సంప్రదించండి: 9848031695, 6303237570. NT-313882

★హైదరాబాద్ నుండి నర్సాపూర్ హైవేలో కౌడిపల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్‌లో గజం కేవలం 3 వేలే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-311558

★నారాయణఖేడ్ దగ్గరలో 1 గుంట భూమి 1.2 లక్షలకు, 5 గుంటలకు 5 లక్షలు మాత్రమే, 1 ఎకరానికి 19.9 లక్షలు భూమి అమ్మకానికి కలదు + మార్కెటింగ్ టీం కావలెను. Ph: 6304614531. NT-319385

★GOLDEN CHANCE: 1 Acer 25 Lakhs 10 Acers Land. Village-0.5 Km. RRR-10 Km. ORR-60 Km. Money Urgent, Call: Tejashwini-9032403803, 9703534294. NT-311564

## FLAT FOR SALE

★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-314489

## HOUSE FOR SALE

★దిల్‌సుఖ్‌నగర్ గడ్డిఅన్నారం, 250 Sq.yds., తూర్పు ఫేసింగల ఇల్లు క్లియర్ టైటిల్‌తో అమ్మకానికి కలదు. సంప్ర: 8121539307 / 9032312690. NT-319962

★HMDA Layout INDP Houses 167 Sq.yds. 72L, 1290 Sft. Ready to occupy, WGL H/W, Annojiguda, ORR Service Rd. to 500 Mters. at Ghanapur. 9348101666 / 9966066662. NT-313881

## TO-LET COMMERCIAL

★రంగారెడ్డి జిల్లా, ఆదిభట్ల మున్సిపాలిటీ, కొంగర కలాన్ గ్రామంలో కమర్షియల్ హౌస్ 2300 Sft., 1st Floor రెంట్‌కి ఇవ్వబడును. సంప్ర॥ Ph: 9703084403. NT-319841

## WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-319440-All

## FACULTY TEACHERS

★SAGE SCHOOL (CBSE), Uppal Road, Medipally Requires Experienced HM's, Administrators, Student Counselors, Accountant, Passionate Teachers for all Classes & Subjects including Pre-primary, Art, Computer, PET, Librarian, Skating. Attractive Salary, Walk-in-Interview on 17-02-2024 to 18-02-2024 from 9.00 PM to 3.00 PM. Ph: 9010802229 / 9908783168. NT-319964

## SCHOOL BUILDING LEASE

★(G+3) Area 700 SqYds, 10567 Sft (Each Flr 2561 Sft), 16 Rooms, Play Ground, Next to Chaitanyapuri P.O., Dilsukhnagar, Ph: 8978705857, 9581455855. NT-319675

## టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్

★యూనిఫామ్స్ స్టిచింగ్ చేయుటకు అర్జెంటుగా "టైలర్స్" మరియు "కట్టింగ్ మాస్టర్స్" కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319360

## CHANGE OF NAME

★I, NALETTI MADHAV REDDY, S/o. Naliti Vema Reddy, R/o.5-29-2, Pandu Basthi, Saibaba Nagar, Suraram, Quthbullapur, IDA, Jeedimetla, Medchal-Dist., TS, have Changed My Name as NALITI MADHAV REDDY. NT-MG

★DURGAM SRINU, H.No. 3-2-92/A, Old Ramanthapur, Medchal Dist., Pin-500 013, Telangana, India. I have Changed My Daughter Name 'DURGAM SONAKSHI' to 'DURGAM VINDHYA'. NT-311563

★I, SUSHRUTHA VARANASI, W/o. Ramudu Vadla, R/o. 302B, Dwaraka Elite, Old Alwal. Hereafter uses above Name for all future purpose. NT-09179

★I, SOMA SADHANA DEVI (Old Name), D/o. Hanumantha Rao Soma, Age 57 years has been Changed My Name as SADHANA KURALLA (New Name), W/o. K.Mohan Kumar, R/o. 12-10-567/50/19/A, Road No. 2, Indira Nagar, Warasiguda, Sitaphalmandi, Secunderabad-500 061, Telangana, India. NT-1859

★I, SUMITRA SIVAKOTI, W/o. Kiran Kumar Gudivada, R/o. H.No. 16-29, Sri Sri Homes, Almasguda, Saroor Nagar, Rangareddy, Telangana-500 058 have Changed My Name to SUMITRA GUDIVADA for all future purposes. NT-32379

## LOST

★I, POTHAKAMURY MARY NEERAJA SWARNA LATHA, D/o. Pothakamury Sundara Raj, Villa No. 92, Reliance Green Village, Mokila, Shankarpally, Ranga Reddy Dist.-501 203, T.S. I Lost My Passport No. H2020192, Dated of Issue: 01-12-2008, Place of Issue: Hyderabad, while travelling from My Residence to Lakdikapool. Cont. 91778 07146. NT-319840

## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

| | |
|---|---|
| చిక్కడపల్లి, సికింద్రాబాద్ | 9182777202 |
| మల్కాజిగిరి, E.C.I.L | 9182777125 |
| అమీర్‌పేట్, మెహిదీపట్నం | 9182777126 |
| ఉప్పల్, తార్నాక | 9182777806 |
| L.B.నగర్, వనస్థలిపురం | 9182777209 |
| దిల్‌సుఖ్‌నగర్ | 9182777805 |
| B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ | 9182777204 |
| కూకట్‌పల్లి, బాలానగర్ | 9182777205 |